# జిల్లాలో ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వైనం**

**-15నుంచి ఏప్రిల్ 4వరకు ఇంటర్ పరీక్షలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 13, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటర్ పరీక్షలు పకడ్బంధీగ నిర్వహించాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతున్నందున జిల్లా వ్యాప్తంగ 133పరీక్షా కేంద్రాలను ఏరానపటు చేసినట్లు వివరించారు. పరీక్షలు ప్రశాంతంగ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ షాపులు మూసివేయటం జరుగుతుందన్నారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు ఫస్ట్ ఇయర్ విద్యార్థులు జనరల్ 62,342మంది, ఒకేషనల్‌లో 1,452మంది మొత్తం 63,794మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో జనరల్ 54,146మంది, ఒకేషనల్‌లో 995మంది మొత్తం 55,141మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంటర్ హాల్‌టికెట్లు అందని వారు ఇంటర్మీడియట్ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా ఇంటర్ అధికారి కిషన్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయిలాపూర్‌లో ఘనంగా బంగారు మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



అమ్మవారిని దర్శించుకున్న పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

**మేడ్చల్, మార్చి 13. ప్రభాతవార్త :**

రాయిలాపూర్‌లో శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహా పున:ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా జరిగింది. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మూడు రోజుల పాటు ఉత్సవాలు జరిగాయి. అందులో భాగంగా శని, ఆదివారాలు ప్రత్యేక పూజలు, హోమాలు, అమ్మవారి విగ్రహ గ్రామ ప్రదక్షణ తదితర కార్యక్రమాలు చేపట్టి సోమవారం విగ్రహ ప్రతిష్ఠ జరిపారు. అందులో భాగంగా వేద పండితులు ఉదయం గవ్యాంత పూజలున మార్జనలు, గర్తన్యాసం, పేఠన్యాసం ధాతున్యాసం అనంతరం యంత్ర స్థాపన, బింబ స్థాపన మూల మంత్ర హోమాలు, మహా పూర్ణాహుతి ప్రాణ ప్రతిష్ఠ కుంభ దృష్టి, గో దృష్టి, అమ్మవారి అలంకరణ ప్రథమ పూజ, నివేదన హారతి, మంత్ర పుష్పములు, మహా ఆశార్వచనము, ఋత్విక్ సన్మానము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూడు చింతలపల్లి జడ్పిటిసి హరివర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి అనూప శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ శివలక్ష్మి, మాజి జడ్పిటిసి శైలజ హరినాథ్, సహకార సంఘం మాజీ చైర్మన్ అంతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాయికుమార్, నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మనోహర్ బాబు, జల్లి మల్లేష్, రాజ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, భద్రేష్ కుమార్, సత్యనారాయణ, మల్లేష్, యాదగిరి, నరేందర్, విజయ్, రమేష్, నారాయణ, అంజయ్య, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జాతరలు జరుపుకోవడం మంచి సంప్రదాయం



ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి

**-జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి**

**శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త :**

గ్రామాల్లో జాతరలు జరుపుకోవడం మంచి సంప్రదాయమని జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తెలిపారు. సోమవారం శంకర్ పల్లి మండలం మీర్జాగూడ గ్రామ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్‌లో జరిగిన బీరప్ప జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... మల్లన్న,బీరప్ప జాతరలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి అన్నారు. ఈనాడు తెలంగాణలో ఏ గ్రామంలో చూసిన మల్లన్న, బీరప్పల జాతరలు జరుగుతున్నాయన్నారు. ఈ జాతర వల్ల ప్రజల్లో భక్తి పెరుగుతుందని, అలాగే స్నేహభావం కూడా కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గౌండ్ల రవీందర్‌గౌడ్, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, గ్రామ ఉపసర్పంచ్ శాంతికిషన్‌సింగ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాయదుర్గం పీఏసీఎస్ డైరెక్టర్ ఒగ్గు అంజయ్య, నాయకులు నరసింహ్మగౌడ్, వార్డు సభ్యులు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు



బిజెపిలో చేరిన నాగేష్‌గౌడ్‌కు పార్టీ కండువా కప్పుడుతన్న జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

**మేడ్చల్, మార్చి 13. ప్రభాతవార్త :**

దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడి అమలు చేస్తున్న పథకాలకు ఆకర్శితులై బిజెపిలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ పార్టి యువ నాయకుడు మండల నాగేష్ సోమవారం విక్రంరెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేశాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో దేశంలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం అమలవుతున్నాయని అన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రవీందర్‌గౌడ్, శ్రీధర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ఓటేసిన ఉపాధ్యాయులు

**☛ ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు**

**☛ వికారాబాద్ జిల్లాలో 94.76 శాతం -మేడ్చల్ జిల్లాలో 83.54శాతం ☛ రంగారెడ్డి జిల్లాలో 86.9 శాతం పోలింగ్ నమోదు ☛ పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన కలెక్టర్లు**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవటానికి పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఉపాధ్యాయ ఓటర్ల దృశ్యం



వికారాబాద్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



ఓటు వేసేందుకు క్యూ లైన్లో వేచి ఉన్న ఉపాధ్యాయ ఓటర్లు

**వికారాబాద్ జిల్లాలో**

**వికారాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగ్ సోమవారం వికారాబాద్ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 94.76 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లకు తగ్గట్లుగా జిల్లా వ్యాప్తంగా 18 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1890 ఓటర్లు ఉండగా, వారిలో 1231 పురుషులు, 659 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో 1791 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 1172 మంది పురుషులు, 619 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పర్యవేక్షించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఎన్నికల పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుశాఖ గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

**మేడ్చల్ జిల్లాలో**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 13, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 83.54 శాతం మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మేడ్చల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు జరిగింది. జిల్లాలో 14పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 6,536మంది ఉండగ వీరిలో 5,460 మంది ఓటర్లు తమ ఓటు హక్కును (83.54శాతం మంది) వినియోగించుకోగా వీరిలో పురుష ఓటర్లు 2,555మంది, మహిళా ఓటర్లు 2,905మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగ జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల పోలింగ్ ముగిశాక బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తుతో సరూర్‌నగర్ స్టేడియంకు వాహనాల్లో తరలించారు. అయితే మేడ్చల్ జిల్లాలో పోలింగ్ కేంద్రాల వారీగ పరిశీలిస్తే పోలింగ్‌లో ఓట్లు నమోదు వివరాలు ఇలా ఉన్నాయి. పోలింగ్ కేంద్రాల వారీగ 95కేంద్రంలో 440మంది (91.86శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారు. 95/ఎ కేంద్రంలో 465మంది (79.08శాతం), 96కేంద్రంలో 297మంది (87.61శాతం), 97కేంద్రంలో 125మంది (83.89శాతం), 98కేంద్రంలో 204మంది (86.08శాతం, 99కేంద్రంలో 437మంది (79.45శాతం), 100కేంద్రంలో 421మంది (85.05శాతం), 100/ఎ కేంద్రంలో 373మంది (73.57శాతం), 101కేంద్రంలో 437మంది (87.40శాతం), 101/ఎకేంద్రంలో 432మంది ((76.19శాతం), 102కేంద్రంలో 620మంది (83.56శాతం), 103 కేంద్రంలో 384మంది (92.53శాతం), 103/ఎ కేంద్రంలో 390 మంది (85.34శాతం), 104కేంద్రంలో 435మంది (85.13శాతం) మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**రంగారెడ్డి జిల్లాలో**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13 , (ప్రభాతవార్త) : మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. సోమవారం జిల్లాలో జరిగిన మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 86.9 శాతం పోలింగ్ నమోదయిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ముగిసిందని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల వరకు 15.2 శాతం పోలింగ్ నమోదైయిందని 12 గంటల వరకు 43.8 శాతం పోలింగ్ నమోదై, మధ్యాహ్నం 2 గంటల వరకు 65.5 శాతంగా సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ పూర్తియ్యే సమయానికి 86.9 శాతం నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హై స్కూల్, హయత్ నగర్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్, రాజేందర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరీష్. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయి బందోబస్తు మధ్య పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ఈనెల 16న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు.



పోలింగ్‌ను పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్



ఓటు వేయడానికి వచ్చిన ఉపాధ్యాయులు

# ప్రజా ఆరోగ్య కార్యక్రమాలపై వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**-వైరస్ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...నిబంధనలు పాటించాలి**

**-వ్యాప్తి చెందకుండా వైద్యాధికారుల కృషి : డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్**



మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో వైద్యాధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న .డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,పాల్గొన్న వైద్యాధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 13, ప్రభాతవార్త**

ప్రజా ఆరోగ్య కార్యక్రమాలపై వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ప్రజలు వైరస్ బారిన పడకుండ అప్రమత్తం చేయటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలోని వైద్యాధికారులతో సమీక్ష సమావేశంను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్‌ఫ్లు ఎంజావైరస్ వ్యాప్తి కాకుండ వైద్యాధికారులు ఆహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ప్రతి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని, ప్రజలు కూడ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగ ఉండాలన్నారు. ప్రజలు కూడ తమ వంతుగా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. సామాజిక దూరం పాటించాలని, మాస్కులు ధరించాలని, క్రమం తప్పకుండ చేతులు శుభ్రం చేసుకోవాలని,కడుకోవాలని, శానిటైజర్లు వాడాలని ఆయన సూచించారు. అదే విధంగ సిపిఆర్ శిక్షణ పొందటానికి ఆరోగ్యం, వైద్య సిబ్బందిని గుర్తించటం, ప్రణాళిక కార్యచరణ శిక్షణా షెడ్యూల్ ఖరారు చేయాలన్నారు. ప్రతి మాస్టర్ ట్రైనర్ ఒక్కో బ్యాచ్‌కి 20చొప్పున 3బ్యాచ్‌లలో 60మందికి శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీమ్ ఈశిక్షణకు నోడల్ అధికారిగ వ్యవరిస్తారని అన్నారు. కమిషనర్, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సూచనల మేరకు బస్తీదావాఖానా వైద్యాధికారుల తీరు, తెలంగాణ దయాగ్నోస్టిక్స్ సేవలు, టెలికాన్ఫరెన్స్, అవుట్ పేషంట్ మాడ్యూల్ యూపిడషన్స్, మందుల లభ్యత, నూతనంగ నియామకం అయిన వైద్య అధికారులు బస్తీదావాఖానాలకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు,డివిజన్ అధికారులు,ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దావాఖానాల వైద్యులతో జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పలువురు అధికారులు పాల్గొనటం జరిగింది.

# కెసిఆర్ బూటకపు మాటలు నమ్మొద్దు..

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:**

కేసీఆర్ బూటకపు మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం ధారూరు మండలం నాగసముందర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే..హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. ప్రసాద్‌కుమార్ రాకను పురస్కరించుకుని గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, ఎన్నికలు వచ్చినప్పుడల్లా కేసీఆర్‌కు అబద్దాలు ఆడటం శరా మామూలేనని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ అబద్ధపు మాటలు నమ్మరాదని సూచించారు. 8 ఏండ్లుగా కేసీఆర్ లెక్కలేని హామీలు ఇచ్చారని, ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. 5 లక్షల కోట్ల అప్పు చేసి, వచ్చిన ఆదాయంతో వడ్డీ కడుతున్నారని, ప్రతి వ్యక్తి తలపై 1.20 లక్షల అప్పు మోపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలకు ముందు నోటిఫికేషన్‌లు వేసి నిరుద్యోగుల ను ఇండ్లల్లో కూర్చొబెట్టి, ఎన్నికల అనంతరం నోటిఫికేషన్ నిలిచిపోయేలా కోర్టుల్లో పిటిషన్‌లు వేస్తారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ విజదుందుభి మోగేలా విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్య దర్శి రఘువీరారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాములు, సోషల్ మీడియా ఇంచార్జి చామల రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌కు హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

# ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవా రం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణలతో కలిసి ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను కట్టుదిటమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణం లో,పకడ్బందీగా నిర్వహించాలని అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్‌లు నిరంతరం పర్యవేక్షిస్తూ పరీక్షలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. .ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టడం జరిగిందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు ,విద్యుత్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఉదయం 8 : 00 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద మున్సిపల్,జిల్లా పంచాయతీ అధికారులు పారిశుధ్యతో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో హాజరయ్యే విధంగా అన్ని రూట్లలో బస్సులను సకాలంలో నడపాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా హాల్ టికెట్లు అందించాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే స్టేట్ టోల్ ఫ్రీ కంట్రోల్ రూమ్ సెంటర్ 040 -24601010,24655027లకు సంప్రదించాలని అలాగే మానసిక సమస్యలు,భయం ఆందోళనలు ఉంటే 14416 నెంబర్‌కు సంప్రదిస్తే సైకాలజీస్టులో సలహాలు,కౌన్సిలింగ్ అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో కూడా విద్యార్థులకు టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని 9642831424,9963356062లను కూడా సంప్రదించవచ్చని అన్నారు. విద్యార్థులకు ఉదయం 8 : 30 గంటల నుండి పరీక్షా కేంద్రాలలో అనుమతించడం జరుగుతుందని, విద్యార్థులందరూ 8 : 45 గంటలకు చేరుకోవాలని 9 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలలో అనుమతించబడదని కలెక్టర్ సూచించారు. సోమవారం నుండి విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ ద్వారా కూడా తమ హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. జిల్లాలో మొత్తం 30 ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇంటర్ మొదటి సంవత్సరంలో 9231 ద్వితీయ సంవత్స రంలో 8657 మంది మొత్తం 17,888 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మురళీధర్,జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకర్ నాయక్,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ,తాండూరు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్,రాజ మోహన్ రావు,జూనియర్ లెక్చరర్ బుచ్చయ్యతో పాటు ఆర్టీసీ,పోస్టల్,విద్యుత్ శాఖ అధికారులు,పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్



పోచారం మున్సిపల్ 18 వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ప్రారంభించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:
అంధత్వ నివారణకుగాను ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామం 18 వ వార్డులో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని చైర్మన్ స్థానిక కౌన్సిలర్ బద్దం మమతరాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కంటి సమస్యలున్నవారు ఉచిత కంటి వెలుగు వైద్యశిబిరానికి తమ ఆధార్ కార్డుతో వచ్చి వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు. కంటి పరీక్షల అనంతరం వైద్యులు అద్దాలు, మందులు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, ఎ. బాల్‌రెడ్డి, ఎ. మహేశ్, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, సత్తిరెడ్డి, స్వామి, రాములు గౌడ్, వైద్యనిపుణులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



రాంపల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దృశ్యం

కీసర, మార్చి 13, ప్రభాతవార్త
నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో తాటికొండ నర్సింగ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందటంతో బాధిత కుటుంబానికి మున్సిపాల్టీ బిఆర్ఎస్ నాయకులు సుమారు 80వేల రూపాయలు అందజేశారు. సోమవారం కీసర మండలంలోని నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త తాటికొండ నర్సింగ్ బాధిత కుటుంబానికి నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు . ఆ పదివేల రూపాయలతో పాటు బిఆర్ఎస్ నాయకులు కలిసి మరో 70వేల రూపాయలు కలిపి మొత్తం 80వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు కౌన్సిలర్ ఎలిజాల నాగేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కోఆప్షన్ సభ్యులు క్యాసారం అశోక్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, గుండి అంజయ్యగౌడ్, పరకాల పెంటయ్యగౌడ్, నెల్లుట్ల విజయ్‌భాస్కర్, శ్రీశైలం, శంకర్‌రెడ్డి, సురేందర్, మహేందర్,స్వామి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు



మత్రిపల్లిగూడలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం మత్రిపల్లిగూడ గ్రామంలో సోమవారం ఆయన సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింది మంజూరైన రూ.10 లక్షలతో ఇక్కడ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం ద్వారా మండలంలోని గ్రామాల్లో కోటిపది లక్షల రుపాయాలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్ఆర్ఇజీఎస్ నిధుల ద్వారా గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లెప్రకృతి వనాలు, హరితహారం పనులు చేపట్టారని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీలకు కేంద్రసర్కారు నిధులు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎంపిపి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలుగూరి మంగమ్మ సాయిలు, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు సాయికుమార్, సుగుణ, లత, మంజుల, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణలో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి

కడ్తాల్,మార్చి 13 ప్రభాతవార్త :
జాతీయ బాలల హక్కుల పరిరక్షణలో స్థానికంగా ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ ప్రియాంక్ కెనున్ గో అన్నారు. జాతీయ బాలల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని విఘ్నేశ్వర భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి హాజరయ్యారు. బాలల హక్కుల పరిరక్షణలో స్థానిక సంస్థల భాగస్వామ్యం పిల్లల ప్రాథమిక హక్కులైన మొదలగు అంశాలపై చర్చించినట్లు సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. పాఠశాలలకు పిల్లలు హాజరయ్యే విధంగా ప్రజా ప్రతినిధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాఠశాలలో మౌలిక వసతుల రూపకల్పనలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ బాలల పరిరక్షణ కమిటి చైర్మన్ శ్రీనివాస్, సర్పంచ్‌లు, సురేఖ, శ్రీనునాయక్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి

# ఇంటింటికి టిడిపిని విజయవంతం చేస్తాం



ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మాట్లాడుతున్న పుట్టి రాజు ముదిరాజ్

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 13, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాలో ఇంటింటికి టిడిపి కార్యాక్రమాన్ని దిగ్విజయం చేస్తామని ఆ పార్టీ నాయకుడు పుట్టి రాజుముదిరాజ్ అన్నారు. సోమవారం గొలిపర్తి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు 1982 మార్చి 29న పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. పటేల్, పట్వారి వ్యవస్థ నిర్మూలన ద్వారా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ఇచ్చి మాండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పరిపాలన తెచ్చింది ఎన్టీ రామారావు అని కొనియాడారు. టిడిపి అధికారంలో ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి బీసీ సాధికారతకు పాటుపడ్డారని చెప్పారు. ఆడబిడ్డలకు ఆస్థిలో సమానహక్కు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, పక్కాఇళ్లు, వృద్దాప్య పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ స్థాపించినవే అన్నారు. అలాగే 186817 ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పింరని తెలిపారు. హైదరాబాద్ సిటీలో హైటెక్ సిటీ, సైబరాబద్ నిర్మాణం ద్వారా ఐటీ రంగంలో లక్షలాది యువతకు ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. 11 సార్లు డిఎస్సీ నిర్వహించి 1 లక్షా 70 వేల మంది టీచర్లను నియమించారన్నారు. గాంధీఆసుపత్రిని అభివృద్ధి చేశారన్నారు. సమ్మక్క, సారక్క జాతరలో ఉచిత వైద్య నిర్వహణ ఆయన ఆధ్వర్యంలోనే స్థాపించబడిందన్నారు. సంపన్న రాష్ట్రాన్ని ప్రస్తుతం ఐదు లక్షల కోట్ల అప్పుల్లోకి బిఆర్ఎస్ ప్రభుత్వం నెట్టివేసిందని దుయ్యబట్టారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వ వైఫల్యాలే కారణమన్నారు. 8 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏపనీ చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అందుకే మళ్లీ టిడిపి ప్రజలు పట్టంకట్టాలని కోరారు. ఇందుకోసం కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఇంటింటికి తెలుగుదేశం నినాదంతో ప్రచారం చేయడానికి మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. కాసాని వీరేశం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారని ఆయన తెలిపారు. జిల్లా సీనియర్ నాయకులు, మెదక్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఏకే. గంగాధర్ రావు సూచనలతో ముందుకెళ్తామన్నారు. అంతకు ముందు గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోని 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టిడిపి అధ్యక్షులు జాల సాయిబాబా, గొలిపర్తి గ్రామ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రాజు, మహిపాల్, భాష, ప్రశాంత్‌తో పాటు సీనియర్ ముదిరాజ్ నాయకులు సత్యం, రాము పాల్గొన్నారు.

### బాధిత కుటుంబీకులను పరామర్శించిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, మార్చి 13, ప్రభాతవార్త: సిద్దిపేట నియోజకవర్గంలోని నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్‌లో బిఆర్ఎస్ కార్యకర్త మొలుగు బుగ్గయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబీకులను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సోమవారం పరామర్శించి ఓదార్చారు. నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షురాలు పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబీకులను మంత్రి పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దు అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. అయన వెంట సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

### సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట, నంగునూర్ మండలలాతో పాటు పట్టణంలో 126 మంది లబ్దిదారులకు రూ.38 లక్షల 33 వేల సిఎం సహాయ నిధి చెక్కులను మంత్రి తన్నీరు హరీష్‌రావు తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. నిరుపేదలకు సిఎం సహాయ నిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. చెక్కులను వెంటనే తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవాలన్నారు. పేదలకు సర్కారు అండగా నిలుస్తుందన్నారు.

### రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

జగదేవ్‌పూర్, మార్చి 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో గల సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ మోసాలపై జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు నియమాలను పాటించాలని, 18 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే వాహనాలు నడిపించాలని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరగాళ్ళ వల్ల మోసపోకుండా, అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలను, ఆధార్ వివరాలను వెల్లడించవద్దని సూచించారు. అట్టి విషయాలపై విద్యార్థులే తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సైబర్ మోసాల నుండి రక్షించుకోవాలన్నారు. షీ టీమ్ యొక్క ప్రాముఖ్యతపై వివరించారు. ఆపదలో ఉన్నప్పుడు 100కు డయల్ చేసి రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు అందుకున్న కిష్టాపూర్ గ్రామ సర్పంచి గోదావరి

కొల్చారం, మార్చి 13, ప్రభాతవార్త: ఒడిషా రాష్ట్రంలో అంతర్జాతీయ అవార్డు మహిళా సాధికారత, చిన్నపిల్లల అభివృద్ధి అనే అంశంపై అవార్డును కిష్టాపూర్ గ్రామ సర్పంచి గోదావరి వెంకటరమణిలు అందుకున్నారు. కొల్చారం మండలం మెదక్ జిల్లా తెలంగాణా శ్రీమతి తిరునగరి గోదావరి వెంకటరమణుల మెదక్ జిల్లా చత్తదా శ్రీ వైష్ణవ సంఘం అధ్యక్షురాలు

### వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెంచిన సిఎం కెసిఆర్
-మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 13 (ప్రభాతవార్త): వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఔట్ పేషెంట్ విభాగానికి సంబంధించి గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కార్ దవాఖానలకు కార్పొరేట్ కళ తెచ్చేందుకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో అవసరాల మేరకు ఆధునీకరించి అన్ని రకాల మందులను, వైద్య సేవలను ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యం అన్నారు. గతంలో రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తక్కువగా ఉండేవని, ప్రస్తుతం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాగేం దర్, మెడికల్ ఆఫీసర్ ప్రణయ్‌రాజ్, ఫ్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్,ఉన్నారు.

### బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

కోహెడ, మార్చి 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన భాస్కరచారి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబీకులను రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్, బిజేపీ నేత బొమ్మ శ్రీరాంచక్రవర్తి సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం బాధిత కుటు ంబానికి 50 కిలల్లో బియ్యం అందజేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాజుల వెంకటేశ్వర్లు,గాజుల రవీందర్,పుల్లూరి నవీన్‌చారి, కేడిక కిష్టారెడ్డి, గిరిధర్, తాటిపాముల కిషన్, తుపాకుల రవి, భాస్కర్, నరేందర్, పుల్లూరి శంకర్, రాజు పాల్గొన్నారు.

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటూ 24 గంటల దీక్ష
రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, మార్చి 13, ప్రభాతవార్త : రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా రెడ్డి జెఎసి అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వచ్చేనెల 11,12వ తేదీలలో 24 గంటలు దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెడ్డి జెఎసి అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం రెడ్డి జెఎసి కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

## నేడు కడ్తాలకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ప్రతినిధుల రాక

కడ్తాల్,మార్చి 13 ప్రభాతవార్త :
కడ్తాల గ్రామ పంచాయతీ సందర్శనకు నేడు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ప్రతినిధులు బృందం రానున్నట్లు సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కడ్తాల్ గ్రామ పంచాయతీ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులను జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ప్రతినిధులు సందర్శించనున్నట్లు సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ, సుపరిపాలన కేంద్రము, విశ్లేషణ విధానం మానవ నిర్వహణ కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్తంగా ఎన్ఐఆర్‌డిపిఆర్ రాజేంద్రనగర్‌లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల నిర్వహణ అనే అంశంపై మూడు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల లో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలన, నిర్వహణను పరిశీలించడానికి కడ్తాల్ గ్రామ పంచాయతీని జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు చెందిన పలువురు జిల్లా గ్రామీణాభివృద్ధి సంచాలకులు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా పంచాయతీ మేనేజర్లు పాల్గొననున్నట్లు సర్పంచ్ తెలిపారు.

### సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం

చిన్నకోడూరు, మార్చి 13, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ దళితబంధు పథకం అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కామిని ఉమేష్‌చంద్ర, డీసీసీబీ డైరెక్టర్ నముండ్ల రామచంద్రం అన్నారు. రాష్ట్రంలోని 1,30,000 కుటుంబాలకు దళిత బంధు అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి రెండో విడత దళితబంధు పథకం కేటాయించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘం నాయకులు బంక పోచయ్య, బబ్బురు కనకయ్య(ఏసు), మన్నె ఆనందం, గుడుమల్ల రాజలింగం, కొలను రఘు, నముండ్ల శ్రీకాంత్, రాజశేఖర్‌రెడ్డి, తప్పెట రవీందర్, శ్రీనివాస్, పర్శరాములు, జెరిపోతుల బాబు పాల్గొన్నారు.

### పుస్తెలు, మెట్టెలు అందచేత

కొల్చారం, మార్చి 13, ప్రభాతవార్త: మండలంలోని కొంగోడ్ గ్రామానికి చెందిన మంగలి లక్ష్మి, రాములు దంపతుల కుమార్తె అఖిల వివాహానికై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రఘు వీరరెడ్డి పుస్తె మెట్టెలను సోమవారం అందచేశారు. పేదలను ఆదుకోవడంతో కలిగే ఆనందం అంతా ఇంత కాదన్నారు. ప్రతి ఒక్కరు పేదలకు అన్ని రంగాల్లో ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ బూత్ కమిటి అధ్యక్షులు వంజరి ఏగొండ, ఉపాధ్యక్షులు దరణి మహిపాల్, కార్యదర్శి వంజరి మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ వంజరి సంజీవులు, కార్యకర్తలు లఅశోక్, ప్రశాంత్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### శివ్వంపేట మండలంలో పర్యటించిన మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

శివ్వంపేట,మార్చి 13, ప్రభాతవార్త: మండలంలో సోమవారం వివిధ గ్రామాలలో నర్సాపూర్ శాసనసభ్యులు మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డిలు పర్యటించారు. ఉదయం శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. అదే విధంగా గోమారం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె దవఖానాను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితా రెడ్డితో కలిసి ప్రారంభించారు. గోమారం సర్పంచి లావణ్య మాదవరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పల్లే దవఖానాల వల్ల ప్రజానీకానికి సకాలంలో అక్కడిక్కడే వైద్యసేవలు అందుతాయని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మద్యాహ్నం తరువాత గోమారం శివారులో ఒక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస చారి అధ్యక్షతన కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్‌చెక్కులను లబ్దిదారులకు అందించారు. అదే విధంగా దోంతి గ్రామానికి వెళ్లి మైనార్టి సెల్ అధ్యక్షులు షఫియోద్దిన్ తండ్రి మరణించడంతో వారి కుటుంబసభ్యలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరిక్రిష్ణ, జడ్పిటీసీ సభ్యులు పబ్బా మహేష్ గుప్తా, గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రాంరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, సర్పంచులు లావణ్య, శశాంక్ శర్మ, కంజర్ల శ్రీనివాస్ యాదవ్, యవ నాయకులు పులిమామిడి నవిన్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



రావులపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన బీరప్ప జాతరలో పాల్గొని పూజలు చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బిఆర్ఎస్ చేవెళ్ళ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రావులపల్లి సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి తదితరులు (చేవెళ్ళ – ప్రభాతవార్త)

## బాధితుని పరామర్శించిన డిసిసిబి చైర్మన్



ఉట్‌పల్లిలో బాధితులను పరామర్శిస్తున్న చైర్మెన్ మనోహార్‌రెడ్డి.

దోమ.మార్చి 13 ప్రభాతవార్త :
మండల పరిధిలోని ఉట్‌పల్లి తాండాలో కాట్రావత్ బాబు అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మెన్ బుయ్యాని మనోహార్‌రెడ్డి సోమవారం నాడుబాదితుని ఇంటికి వెళ్ళి పరమార్శించారు. కుటుంబసభ్యులతో మాట్లాడి బాబు ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య ఖర్చుల కోసం తక్షణ సహాయంగా 5000 వేలు నగదు అందజేశారు.అనంతరంమండల పరిదిలోని బాసుపల్లి గ్రామానికి చెందిన యువకులు గ్రామస్తులు మనోహార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామములో జరుగుతున్న అబివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులతో అడిగితెలుసుకున్నారు.గ్రామాన్ని అన్ని విదాలుగా అబివృద్ధి చేయుటకు తన వంతు సహాకారం అందిస్తానని గ్రామస్తులకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్, రాఘవేందర్‌రెడ్డి, బాసుపల్లి కావటి శ్రీనివాస్,మల్‌రెడ్డి,బడెంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సలీం, బద్రి, మొగులయ్య,శ్రీనివాస్,బందయ్య,రాజేందర్,వినోద్,గోపాల్,రవి పాల్గొన్నారు.

## దోర్నపల్లిలో మహిళలకు సన్మానం



మహిళలను సన్మానిస్తున్న సర్పంచ్ యాదయ్యాసాగర్

దోమ.మార్చి 13 ప్రభాతవార్త :
మండల పరిధిలోని దోర్నపల్లి గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు గ్రామ సర్పంచ్ యాదయ్యాసాగర్ గ్రామ మహిళలను సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళాసంఘం లీడర్లు,అంగన్‌వాడి సిబ్బంది,డ్వాక్రా సంఘం మహిళలను,అకౌంటెంట్ మంజులను అంజమ్మలను సన్మానించారు.మహిళలు అందరికి ఆదర్శంగా ఉండి అన్ని రంగాల్లో విజయం సాదించాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిసి నారాయణ,బుక్‌కీపర్ యాదమ్మ పాల్గొన్నారు.

### విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకోవాలి

ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త: క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ఏబీవీ వ్యవస్థాపక చైర్‌పర్సన్ జి.కావ్య కిషన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లోని సెయింట్‌పాల్స్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు మంచి పుస్తకాలు చదవాలని, మొక్కలను పెంచాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సెల్‌ఫోన్ల కల్గే నష్టాలను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఈసందర్భంగా వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్య చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో గద్వాల ఆర్‌టిఓ ఎం.పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్, స్కూల్ కరస్పాండెంట్ జి.దేవదానం, ప్రిన్సిపాల్ జి.హెప్సీ బరాణి, టీచర్లు పాల్గొన్నారు.

### టెక్‌సంప్రతిలో విద్యార్థులకు బహుమతుల అందజేత

ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ లోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇక్కడ గత మూడు రోజులుగా జాతీయ స్థాయి టెక్‌సంప్రతి, ఫార్మ సంప్రతి కార్యక్రమం ఉత్సహంగా జరిగింది. వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ నల్ల నర్సింహ్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ రకాల క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ ఉత్సవం ముగిసినట్లు కళాశాల డైరెక్టర్ సివి క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో డీన్లు జనార్ధన్‌రాజు, క్రిష్ణమోహన్, రవీందర్‌రెడ్డి, టీపీఓ శ్రీకాంత్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీని వెంటనే అమలుచేయాలి

### బిజెపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు

జగదేవ్‌పూర్, మార్చి 13 (ప్రభాతవార్త):
రాష్ట్రంలోని రైతులకు రూ.లక్ష రుణమాఫీ వడ్డీతో సహా మాఫీ చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కిసాన్ మోర్చ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేషం ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో బిజెపి కిసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యులు లంబ నాగరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ వడ్డీతో సహా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచితకరెంటును అందించాలని, ధరణి పోర్టల్ ద్వారా రైతులకు అనేక భూ సమస్యలు పరిష్కారం కాక తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదని, ధరణిలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వీలు కల్పించాలని లేకుంటే పెద్దఎత్తున రైతుదీక్షలు చేపడతామని హెచ్చరించారు.

అనంతరం తహసీల్దార్ రఘువీరా రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొంతం సుధాకర్, మేడ అజిత్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చంద స్వామి, సీనియర్ నాయకులు సుంకు కుమార్, యువ మోర్చా మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్, ఉపాధ్యక్షుడు బీమరి గణేష్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు చెక్కల రాజు, ప్రధాన కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షుడు హరికృష్ణచారి, మండల సీనియర్ నాయకులు వెంకటేషం, కిసాన్‌మోర్చా నాయకులు పంజ బాలయ్య, మర్కంటి ఏగొండ, దూల్‌మిట్ట కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

### ఏయూలో జాతీయ శాస్త్ర, పారిశ్రామిక ప్రదర్శన

ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్, పారిశ్రామిక ప్రదర్శన నిర్వహించారు. ఏయూ–ఆర్‌బిఎస్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈప్రదర్శనలో సిఎస్ఐఆర్, నేషనల్ సైన్స్ మ్యూజియం, ఇండియన్ మెటీరియల్ శాఖ, న్యూక్లీయర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇసిఐఎల్, అటనామిక్ మినరల్ డివిజన్, వివిధ రాష్ట్రాల సైన్స్ సెంటర్లు, పుదుచ్చేరి రాష్ట్ర సైన్స్ విభాగం, ఇన్‌క్యుబేటర్స్, ఎఐసిఐఎల్, రాష్ట్రీయ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, బీసిపిఎల్, ఈఐఎల్, ఎన్ఐటిటి, ఎంఆర్‌పిఎల్, ఓఎన్‌జీసీ తదితర సంస్థలు ప్రదర్శనలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులకు ప్రదర్శనలో ఉచిత ప్రవేశం కల్పించినట్లు తెలిపారు. ఐటీ వల ఉన్నత, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ నవీన్‌మిట్టల్ ప్రదర్శన ను తిలకించి వెళ్లారు. గత 4 రో జులుగా జరుగుతున్న సైన్స్ ఎక్స్ పో ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI, AT LB NAGAR**
**OS No: 175 of 2023**

Between:
Kaleru Madhusudan and others
**... Plaintiffs**
**AND**
1.The Tahsildar Ghatkesar Mandal, Ghatekesar.
2. All Concerned
**... Defendants**

**NOTICE**

To,
All Concerned,
Please take notice that, Plaintiffs herein have filed the above suit for declaration to declare Plaintiffs 1 to 9 as legal heirs of Late Smt.K. Anjamma. If anyone has any objections, make it convenient to appear on 10-04-2023 at 10:30 am before the above Hon'ble Court either in person or through your advocates, failing which the matter will be decided as per law.

**SUIT SCHEDULE PROPERTY**
All that the open Plot number:38, Survey Number: 318 and 319/Part, admeasuring 200 sq. Yards or 167 sq mtrs, situated at Bokkoniguda hamlet of Ghatkesar village and G.P., Revenue Mandal Ghatkesar, R.R.District now Medchal-Malkajgiri District and bounded by: North: Plot No: 44, South: 20' wide Road, East: Plot no:39, West: Plot no: 37

**// BY ORDER OF THE COURT//**
**S.VIJAYA PRAKASH**
**S.RADHIKA**
(Advocates).
G-1, Ravichandra Apartments, Karthikeya Nagar, Nacharam, Hyderabad-500076.
**Mobile No: 9885156232**

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఎలికట్ట రాజు ఎన్నిక


చేగూరులో నియమితులైన నూతన ముదిరాజ్ సంఘం సభ్యుల దృశ్యం

**నందిగామ మార్చి13,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చెగూరు ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎలికట్ట రాజు (సిటీకేబుల్) నియమితులైయ్యారు.మండల ముదిరాజ్ మహాసభ కన్వీనర్ మేకం రాజు సహకారంతో చేగూరులో నూతన కమిటీని నియమించినట్లు ఆ సంఘం మాజీ అధ్యక్షుడు మంకాల శ్రీశైలం తెలిపారు.నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా గారెల జంగయ్య,మంకాల కృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎన్.రవి,కోశాధికారి నల్లగోపు నరేందర్,కార్యవర్గ సభ్యులుగా అన్నారం కుమార్,మంకాల యాదయ్య,తుక్కగూడెం ఆంజనేయులు,గోస్తి రవి,అన్నారం శ్రీను,తదితరులను నియమించినట్లు తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా చేగూరు ముదిరాజ్ సంఘానికి సేవలందించిన మంకాల శ్రీశైలంను ఆ సంఘం ప్రతినిధులు శాలువాలు వేసి సన్మానించారు.నూతనంగా నియమితులైన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ...ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దీమా వ్యక్తం చేశారు.అందరి సహయ సహకారంతో సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నాయకులు

**కొత్తూర్, మార్చి 13, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామానికి చెందిన ఎమ్మె రమేష్ ప్రథమ వర్థంతి సందర్భంగా తండ్రి ఎమ్మె నర్సింహ్మా కుమారుడు ఎమ్మె వెంకటేష్ సహకారంతో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై విద్యార్థులకు బుక్స్, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మె అజయ్, పీఏసీఎస్ డైరెక్టర్, గ్రామ అధ్యక్షుడు పాండు, సీనియర్ నాయకులు బుడుగు ఆంజనేయులు, ఎమ్మె వెంకటయ్య, సోమన్‌గూర్తి మల్లేష్, మన్నె లక్ష్మయ్య, గాజువాడ కృష్ణయ్య, ఆనంద్, ఎమ్మె రాఘవేందర్, నర్సింహ్మా, బుడుగు జంగయ్య, యువకులు ఎమ్మె శ్రీకాంత్, జామకాయల శివ, ఆర్ల మల్లేష్, ఎమ్మె బాల్‌రాజ్, ఐలేష్, వెంకటేష్, గోవర్ధన్, స్కూల్ హెడ్‌మాస్టర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ తదితరులు ఉన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా : రామ్మోహన్ రెడ్డి



**చౌడపూర్ మార్చి13,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా పరిగి మాజీ ఎమ్మెల్యే,జిల్లా డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి,మందిపాల్ ఆలయ నిర్మాణ కమిటీతో సమావేశమై,తన వంతుగా దేవాలయాల అభివృద్ధి కృషి చేస్తానని, రూ.50వేల ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.మండల పరిధిలోని గోగ్యానాయక్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న హరి ఓం దత్త ఆలయ నిర్మాణానికి 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్,కుల్కచర్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్,ఆంజనేయులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు బుచ్చయ్య,సాయి,సంటి యాదయ్య,కేశవులు,సక్కిల నర్సింలు,శివ దర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు


కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ

**శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త :**
పేదల కళ్లలో ఆనందం నింపడం కోసమే కంటివెలుగు కార్య క్రమం అని శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధి లోని గాజులగూడ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్ర మాన్ని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో ప్రజలందరికి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారం భించి అనేక మందికి కంటి అద్దాలను అందించారనా న్నరు. ఈకార్య క్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## తాగునీటిని వృధా చేయరాదు : మాజీ ఎంపీటీసీ

**కొందుర్గు, మార్చి 13 , (ప్రభాతవార్త) :**
తాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని స్థానిక మాజీ ఎంపీటీసీ కావలి యాదయ్య కోరారు. సోమవారం నాడు స్థానిక దివ్యశక్తి పేపర్ మిల్లు యాజమాన్యం వారు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మానవతా దృక్పథముతో ప్రయాణీకుల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం నిర్వహిస్తున్న పేపర్ మిల్లు యాజమాన్యానికి ఆయన అభినందించారు. ఈ సౌకర్యాన్ని ప్రయాణీకులతో పాటు, మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు హెచ్ ఆర్ బృందం శ్రీనివాస్, వెంకటేష్, ఉమాకాంత్, సీనియర్ పాత్రికేయులు కృష్ణయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ కె.యాదయ్య.

# ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు


ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఉపాధ్యాయులు


ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఉపాధ్యాయులు.

**శంకర్‌పల్లి మండలంలో**

**శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండల కేంద్రంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ ఉదయం 8గంటలకు ప్రారంభమైంది. ఉపాధ్యా యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీయూటీ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటిమీది రఘునందన్‌రెడ్డి శంకర్‌పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం, దీన్ని ఉపయోగించుకుని సమర్థవంతమైన నాయకుని ఎన్నుకోవాలన్నారు.

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, మార్చి 13 , (ప్రభాతవార్త) :** రంగారెడ్డి – మహబూబ్‌నగర్ – హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సోమవారం సజావుగా జరిగాయి. షాద్‌నగర్ నియోజకవర్గంలోని షాద్‌నగర్, కొత్తూరు, కేశంపేట, కొందుర్గులలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుంచే ఉపాధ్యాయ ఓటు హక్కు ఉన్న వారు వారి ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రారంభించారు. ఓటింగ్ పూర్తి అయ్యే సమయానికి షాద్‌నగర్‌లో 434 ఓట్లకు గాను 422 ఓట్లు పోల్ అయ్యాయి. అదేవిధంగా కేశంపేటలో 15 ఓట్లకు గాను 13, కొత్తూరు లో 18 ఓట్లకు గాను 18 పోలింగ్ అయ్యాయి. కొందుర్గులో 24 ఓట్లకు గాను 24 పోలింగ్ అయ్యాయని అధికారులు తెలిపారు. మొత్తంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో 491 ఓట్లకు గాను 477 ఓట్లు పోల్ అయ్యాయని ఎన్నికల అధికారులు మీడియాకు వివరించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడానికి షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను విధించారు.

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, మార్చి 13 , (ప్రభాతవార్త) :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తహసీల్దార్ కె.రమేష్‌కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 22 ఓట్లు ఉండగా 20 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అందులో 13 మంది ఉపాధ్యాయులు, 7 మంది ఉపాధ్యాయురాళ్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాని షాద్‌నగర్ ఆర్డీఓ రాజేశ్వరి, డీసీపీ నారాయణ, సీఐ సత్యనారాయణలు సందర్శించి, పర్యావేక్షించి వెళ్లారు. ఎస్సై వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

**కొత్తూర్ మండలంలో**

**కొత్తూర్, మార్చి 13, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓట్లు వేయడానికి కొత్తూర్ పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ పోలింగ్ కేంద్రానికి సంబంధించి మొత్తం 18ఓట్లకు గాను 18మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేందుకు కొత్తూర్ వలయ పోలీస్ ఇన్స్పెక్టర్ బాలరాజు కట్టుదిట్టమైన భద్రత చర్యలను తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు మండల తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు ఎన్నికలను దగ్గరుండి పర్యవేక్షించారు.


ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు


పోలింగ్ వివరాలను తెలుసుకుంటున్న ఆర్డీఓ రాజేశ్వరి

# అంబేద్కర్ రాజ్యాంగంతోనే పదవులు, ఉద్యోగాలు

**-ఘనంగా పీబీఐ 100వ వారం నిత్యపూలమాల**
**-పాల్గొన్న మంత్రి, ప్రముఖులు**

**ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:**
ప్రపంచానికే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ అందించారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో జరిగిన అంబేద్కర్ 100వ వారం నిత్యపూలమాళ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, టిఎస్ ఎస్‌జిడిసిఎఫ్ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్, టిఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పీబీఐ వ్యవస్థాపకులు–డిఐసీసీఐ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ నర్రా రవికుమార్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి తదితరులు అంబేద్కర్‌కు నివాళులు అర్పి ంచారు. అనంతరం పీబీఐ సేవా సభ్యులు అంబేద్కర్ విగ్రహం నుంచి జాతీయరహదారి మీదుగా శివారెడ్డిగూడలోని ఎస్‌విఎస్ పంక్షన్‌హాలు వరకు ర్యాలీ నిర వ్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కష్టపడితేనే భవిష్యత్తులో అభివృద్ధి చెందుతారని తెలిపారు. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. కుల, మతాలకు అతీతంగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించి రిజర్వేషన్ల ఫలాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా ప్రతిఒక్కరూ సమాజ శ్రేయస్సుకు, దళిత, గిరిజనుల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. పిబిఐ గత 99 వారాలుగా చేస్తున్న కార్యక్రమాలను మంత్రి అభినందించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్, దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్, శరత్‌చంద్రారెడ్డి, పిబిఐ జాతీయ అధ్యక్షులు నర్రా రవికుమార్‌లు మాట్లాడారు. ఈసందర్భంగా హాజరైన వారిని పిబిఐ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఘట్‌కేసర్ కౌన్సిలర్ కుతాడి రవీందర్–రచయిత బి.కోటేశ్వరరావులు మంత్రిపై రాసిన రచనను పోటో ద్వారా అందజేయగా వారిని సన్మానించారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతిలకు పూలలను అందిస్తున్న మండల టిడిపి అధ్యక్షుల వేముల సంజీవగౌడ్‌ను సన్మానించారు. ఈసందర్భంగా పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ చైర్‌పర్సన్లు ముళ్లి పావనిజంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుల మేకల దాసు, సర్పంచులు వెంకటేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, యాదగిరి, శివశంకర్, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, అంజనేయులు, మల్లేశ్, జహంగీర్, రవీందర్, బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, కీసరగుట డైరక్టర్ నరేశ్‌గౌడ్, మైసమ్మగుట్ట డైరక్టర్ పద్మారెడ్డి, మాజీ సర్పంచులు సాయిలు, శంకర్, స్టీవెన్, మాజీ ఎంపిటిసిలు నర్సింగరావు, రమేశ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు శ్రీనివాస్, నాయకులు నత్తి మైసయ్య, వై.నాగేశ్, జి.బాలేశ్, ఎన్‌వై.భానుప్రకాష్, నర్సింహ్మా, శ్రీనివాస్, హరిశంకర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌కుమార్, కాశయ్య, కృపానిధి, సురేశ్‌నాయక్, జగన్మోహన్‌రెడ్డి, రాందాస్, కుమార్, భద్రయ్య, రమేశ్, ఈశ్వర్, సత్యనారాయణ, గణశ్‌గౌడ్, జంగయ్య, చందర్‌సింగ్, మల్లేశ్, అంబేద్కర్ సంఘం, పిబిఐ సభ్యులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డిక్కి అధ్యక్షులు రవికుమార్

# తూంకుంట మున్సిపాల్టీలో వీధీ దీపాలు వెలగక చీకటిమయం..?

**-వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరినా స్పందించని అధికారులు**
**-ఇబ్బందులు పడుతున్నామన్న జనాలు**
**-వార్డుల వారీగ అధికారులు పర్యటించి సమస్యను తెలుసుకోవాలంటున్న వైనం**

**శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో వీధి దీపాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవటంతో వివిధ కాలనీలు చీకటిమయంగా మారి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీలో 16వార్డులు ఉన్నాయి. అయితే ప్రతి వార్డులో కొన్ని కాలనీలు, మరి కొన్ని బస్తీలలో వీధి దీపాలు కాలిపోవటంతో చీకటిమయంగ మారిందని మున్సిపాల్టీ సంబంధిత అధికారుల దృష్టికి పలు సార్లు తెచ్చినా స్పందించటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపాల్టీ వార్డుల, సంబంధిత అధికారులు వార్డులలో రాత్రి సమయంలో పర్యటించి పరిస్థితిని పరిశీలిస్తే ప్రజల ఇబ్బందులు, సమస్యలు తెలుస్తాయని అధికారులకు, చెప్పినా పట్టించుకోకపోవటం దారుణమన్నారు. ప్రజాప్రతినిధులు చెప్పినా అధికారులు స్పందించటం లేదన్న విమర్శలు కూడ ఉత్పన్నం అవుతున్నాయి. ఇంతకీ తూంకుంట మున్సిపాల్టీలో అధికారులు వాస్తవ సమస్యలపై సమీక్షించటం లేదని, నామ మాత్రంగ పాలన సాగిస్తున్నట్లుగా ఉందని పలువురు వాపోతున్నారు. మున్సిపాల్టీ అధికారులను అడిగితే వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని అంటున్నారు తప్ప, ఏర్పాటు గురించి పట్టించుకోవటం లేదని, కొత్తవి విద్యుత్ దీపాలు తెప్పించి ఏర్పాటు చేయటంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. వార్డుల వారీగ వార్డు ఇన్‌చార్జి అధికారులు, సంబంధిత మున్సిపల్ కమిషనర్, డిఇ,ఎఇ,ఆర్‌ఐ, ఫీల్డ్ అధికారులు పర్యవేక్షించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంలో మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు కూడ స్పందించి వార్డులలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని పలు వార్డుల వారు కోరుతున్నారు. వార్డుల ప్రజాప్రతినిధులను కోరినా, వారు కూడ మున్సిపల్ కార్యాలయంలో చెప్పినా పనులు కావటం లేదని పలువురు వాపోతున్న పరిస్థితి దాపురించిందని చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు సమస్యలపై దృష్టి సారించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## నల్సార్ లాయూనివర్సిటీలో ఉచిత రక్తదాన శిబిరం


శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో రక్తదాన శిబిరం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో పివి నర్సింహ్మారావు మెమోరియల్ ట్రస్ట్ వలంటరీ వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఇటీవల కొత్తగా ప్రారంభించిన హెల్త్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించటం జరిగింది. దీనిలో నల్సార్ అద్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పలువురు సుమారు 40యూనిట్స్ రక్తదానంను వారు సేకరించారు. నల్సార్ లా యూనివర్సిటీ సామాజిక సేవలో భాగంగ గత ఏడాదిలో కూడ రెడ్ క్రాస్ సొసైటీ వారికి 35యూనిట్స్ రక్తదానం అందించటం జరిగింది. ఈ సారి కూడ సామాజిక సేవలో భాగంగ నల్సార్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి మాజీ ప్రధాని పివి నర్సింహ్మారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ గజ్వెల్ బ్లడ్ బ్యాంకు వారు సేకరించారు. అయితే నల్సార్ లా యూనివర్సిటీలో రక్తదాన శిబిరం నిర్వహించటం పలువురు రక్తదానం చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. అయితే సేవా కార్యక్రమంగ గ్రామీణ ప్రాంతాల్లో తలసేమియా వ్యాధి గ్రస్తులకు అందించటం కోసం రక్తదానం సేకరిస్తున్నారు. రక్తదానం చేసిన వారికి సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు బ్లడ్ బ్యాంకు వారి ద్వారా సర్టిఫికెట్స్‌ను కూడ అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్సార్ వైస్‌చాన్సలర్ ప్రొ.డాక్టర్ శ్రీకృష్ణదేవరావు, రిజిస్ట్రార్ ప్రొ.డాక్టర్ విద్యులతారెడ్డి, పలువురు అద్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల చేశారు

**-రూ.2.20 లక్షల నగదు..**
**7 తులాల బంగారు ఆభరణాలు అపహరణ**

**వికారాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఊరెళ్ళి వచ్చేసరికి ఇల్లు గుల్ల చేశారు. ఇంట్లోని నగదు, బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్ళిన సంఘటన వికారాబాద్ పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని 34వ వార్డులో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఇంట్లో వెంకటేశం అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు. శనివారం వ్యక్తిగత పనుల నిమిత్తం తాను ఉంటున్న గదికి తాళం వేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశం జహీరాబాద్ పట్టణానికి వెళ్ళారు. తిరిగి సోమవారం మధ్యాహ్నం వికారాబాద్‌కు వచ్చి గది తలుపులు తెరిచి చూడగా, ఇంట్లోని సమాగ్రి చిందరవందరగా పడి ఉంది. వెంటనే బీర్వా వంక చూడగా, బీర్వా తలుపులు సైతం ధ్వంసం చేసి ఉన్నాయి. దొంగలు పడ్డారనే విషయాన్ని గమనించిన వెంకటేశం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ సీఐ టంగుటూరి శ్రీను సిబ్బందితో వచ్చి దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. రూ.2.20 లక్షల నగదు, 7 తులాల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్ళినట్లు బాధితుడు వెంకటేశం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


దొంగతనానికి గురైన ఇంట్లో చిందరవందరగా పడి ఉన్న సామాగ్రి

## అసోసియేషన్ షోటో ఖాన్ కరాటేలో విద్యార్థుల ప్రతిభ


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

**కొత్తూర్, మార్చి 13, ప్రభాతవార్త :**
చంపాపేట్‌లోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ స్టేట్ లెవెల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్‌షిప్‌లో కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని స్పైరింఫ్ విభాగంలో ఆకాష్, రాఘవేందర్, రైమత్ అలీ మొదటి బహుమతులు కథ విభాగంలో సంతోష్, వాసుదేవ్, గౌతమ్ మొదటి బహుమతులు, సంజయ్, భావన, ప్రశాంత్ రెండవ బహుమతులు గెలుచుకున్నారు. గెలిచిన విద్యార్థిని, విద్యార్థులను స్కూల్ హెచ్ ఎం బాలేశ్వర్, స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర్భంగా కరాటే మాస్టర్ శివకృష్ణగౌడ్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క బాలబాలికలు తప్పనిసరిగా కరాటే సెల్ఫ్ డిఫెన్స్ కొరకై నేర్చుకోవాలన్నారు.

## మొల్లమాంబ జయంతి



**తలకొండపల్లి మార్చి13,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కుమ్మరుల ఆరాధ్య దైవం రామాయణాన్ని సంస్కృతం భాష నుండి అచ్చ తెలుగులోకి రచించిన కవయిత్రి శ్రీ మొల్లమాంబ జయంతిని అంరరంగ వైభవంగా చేశారు. తలకొండపల్లి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు దుర్గాపురం నగేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కుమ్మరులను బిసిబి నుండి బిసి ఏలో చేర్చాలని మండల కేంద్రంలో కుండలు తయారు చేసుకోవడానికి కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని సర్పంచ్ కోరారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా జ్యోతయ్య,కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి బాల కృష్ణ,జిల్లా నాయకులు దుర్గాపురం తిరుపతి, రమేష్, బాలకృష్ణ,యాదయ్య,హనుమాన్,యాదయ్య,చంద్రమౌలి,మధు,కుమార్,దశరథ, చంద్రయ్య,శ్రీశైలం,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్ రెడ్డిదే అంతిమ విజయం : టీఎస్‌యూటీఎఫ్



. పోలింగ్ వద్ద టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**షాద్‌నగర్, మార్చి 13 , (ప్రభాతవార్త) :**
హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎన్నికలు సోమవారం సజావుగా జరిగాయని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంతిమ విజయం టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన మాణిక్ రెడ్డిదే నని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓటింగ్ సరళిని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్పలు స్థానిక టీఎస్‌యూటీఎఫ్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టీఎస్‌యూటీఎఫ్ హెల్ప్ డెస్క్‌లో వారు మాట్లాడుతూ... ఓటింగ్ చాలా సజావుగా జరుగుతున్నాయని, అత్యధికంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన మాణిక్ రెడ్డిదే అంతిమ విజయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ హెల్ప్ డెస్క్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.నర్సింలు, మండల అధ్యక్షుడు బి.కృష్ణయ్య, సీనియర్ నాయకులు కె.వెంకటయ్య, ఎం.జనార్దన్, వెంకటరమణ, బి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**కొందుర్గు, మార్చి 13 , (ప్రభాతవార్త) :** చిన్నారి విద్యార్తిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఘనంగా స్వపరిపాలన దినోత్సవాని జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని దళిత వాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మిగితా విద్యార్థులకు పాఠాలను బోధించటము చూసిన వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు ప్రేమ్‌సాగర్ అందజేశారు. ఛైర్మన్ పరిమిళ రాణి ఉపాధ్యాయురాలు అనురాధ, విదార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు.

## ఆరోగ్యంతో పాటు విజ్ఞానాన్ని ఇవ్వూ..

**-బుగ్గోనిగూడ శివాలయంలో గ్రామస్థులు పూజలు**



బుగ్గోని గూడలో శ్రీకాశీ అన్నపూర్ణ దేవి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న సర్పంచ్ బండి నీలమ్మ,తదితరులు

**నందిగామ మార్చి13,ప్రభాతవార్త :** ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు,పిల్లలకు మంచి విద్యాబుద్దులతో పాటు విజ్ఞానాన్ని ప్రసాదించమని నందిగామ మండలం బుగ్గోనిగూడ గ్రామస్థులు శివ్వయ్యను వేడుకున్నారు.శ్రీ కాశీ అన్నపూర్ణ సమేతకాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన,కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగి 41 రోజులు పూరైన శుభ సందర్భంగా సోమవారం దేవాలయం ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు.అనంతరం దేవాలయంలో శ్రీకాశీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి,హనుమాన్ దేవునికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు మండల దీక్ష చేపట్టిన భక్తులు ప్రత్యేక వాహనాల్లో శ్రీశైలం మహక్షేత్రా దైవదర్శనం కోసం వెళ్లారు.పూజ కార్యక్రమంలో సర్పంచ్ బండి నీలమ్మ,ఉప సర్పంచ్ బుగ్గ స్వరూప ,ఆలయ నిర్వాహకులు బండి రాజు,బుగ్గ నర్సింహ్మ,సాలయ్య రెడ్డిమోని శేఖర్,బండి బుచ్చయ్య,మండి మల్లేష్,జి.రాం చెందర్ ,ఆంజనేయులు,బిఎన్ యాదయ్య,నరేష్,బుగ్గ కుమార్,రాజేష్ ,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డులు అందుకున్న పెంటయ్య,ఆదిల్



తిరుపతిలో బిఎస్ఎ అధ్యక్షులు రాధాకృష్ణ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ స్థాయి అవార్డులను అందుకుంటున్న మాజీ సర్పంచ్ పెంటయ్య,ఆదిల్ గ్రూపు సంస్థల చైర్మన్ సయ్యద్ ఆదిల్ తదితరులు

**పూడూరు, మార్చి 13, ప్రభాతవార్త :** సామాజిక సేవా చేసినందుకు గుర్తింపుగా ఇద్దరు పూడూరు మండల వాసులకు జాతీయ సేవారత్న అవార్డులు వరించాయి.మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాకంచెర్ల పెంటయ్య (రాజు),మన్నెగూడకు చెందిన ఆదిల్ గ్రూప్ సంస్థల చైర్మన్ సయ్యద్ ఆదిల్‌లు ప్రజా సేవలో భాగంగా విద్యా,వైద్యంతోపాటు సామాజిక రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులకు ఎంపికయ్యారు.ఈ మేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 6వ జాతీయ కాన్ఫరెన్స్‌లో బిఎస్ఎ అధ్యక్షులు నల్లా రాధకృష్ణ,మల్లేష్,గద్దర్‌ల చేతులమీదుగా బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ స్థాయి అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆవార్డు గ్రహీతలు పెంటయ్య,ఆదిల్‌లు మాట్లాడుతూ తాము ఈ అవార్డులను అందుకోవడం చాలా సంతోషమని పేర్కొన్నారు.ఇట్టి అవార్డుల వల్ల తమపై మరింత బాధ్యత పెరిగిందని,అవార్డులను అందజేసిన బిఎస్ఎ సంస్థకు, తాము చేస్తున్న సేవకు సహకరించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు. జ్యోతీబాపూలే,భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్,మదర్‌థెరిస్సా అడుగుజాడల్లో నడుచుకొని గ్రామీణ ప్రాంతాల్లో పేద వర్గాలకు సేవ చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు.

## పిఆర్‌టియు బలపరిచిన అభ్యర్థి గెలుపు ఖాయం



**పరిగి మార్చి13,ప్రభాతవార్త :** పరిగి పట్టణ కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం నుండి పోలింగ్ స్టేషన్ చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించారు.పరిగి మండల కేంద్రంలో మొత్తం 273 ఓట్లు ఉండగా 266 ఓట్లు పోలయ్యాయి.సాయంత్రం 4 వరకు 97,43 శాతం పోలింగ్ నమోదయింది.పిఆర్‌టీయు నుండి బలపరిచిన అభ్యర్థి చెన్నకేశవరెడ్డి 5వేల మెజార్టీతో గెలుస్తారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు దీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్,పరిగి మండల అధ్యక్షుడు శ్రీశైలం,వెంకటయ్య, రామాంజనేయులు,గోపాల్ ,ఆంజనేయ శ్యాంసుందర్, పాల్గొన్నారు.

## ఎంపిటిసి సత్యనారాయణకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతియ అవార్డు

**-సామాజిక సేవలు చేయడం అభినందనీయం**

**-సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణా**

**చేవెళ్ళ,మార్చి 13, ప్రభాతవార్త** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును చేవెళ్ల మండలం అల్లావాద ఎంపిటిసి సత్యనారాయణకు అందజేశారు. తిరుపతిలో ఆదివారం నిర్వహించిన బహుజన రైటర్స్ సౌత్ ఇండియా 6వ కాన్ఫరెన్స్ లో అల్లావాడ ఎంపిటిసి సత్యనారాయణకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణా అందజేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాల్లో సామాజిక సేవలు అందించిన వారిని జాతీయ అవార్డులకు బహుజన సాహిత్య అకాడమీ ఎంపిక చేసింది. తిరుపతిలో జాతీయ అవార్డుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నుండి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చేందిన సత్యనారాయణ అల్లావాడ ఎంపిటిసిగా ప్రాతినిత్యం వహిస్తున్నారు.జాతీయ అవార్డును రాష్ట్రం నుండి అందుకున్న ఎకైక వ్యకితగా అల్లావాడ ఎంపిటిసి సత్యనారాయణ నిలిచారు. సామాజిక సేవలో ముందుండాలని, సమాజ సేవలు చేస్తున్న వారిని ప్రోత్సాహించాలని సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మన్యన్, సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరి విష్ణువర్ధన్, బిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు మలగళ్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




ఎంపిటిసి సత్యనారాయణకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందజేస్తున్న సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణా



పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు.



ఓటు హక్కును వినియోగించుకోని బయటకు వస్తున్న ఉపాధ్యాయుడు ప్రభాకర్



ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఉపాధ్యాయుడు




ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు

# సజావుగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికలు...

**తాండూరు నియోజకవర్గంలో**

**తాండూరు, మార్చి 13, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గ పరిధిలో సుమారు 95శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 553మంది ఉపాధ్యాయులలో 524మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గానికి సంబందించి తాండూరు పట్టణంతో పాటు యాలాల, బషీరాబాద్, పెద్దెముల్ మండలాలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 94.98శాతం, యాలాల పోలింగ్ కేంద్రంలో 90.32శాతం, బషీరాబాద్ పోలింగ్ కేంద్రంలో 96.67శాతం, పెద్దెముల్ పోలింగ్ కేంద్రంలో 100శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉపాధ్యాయులు ఉదయం నుంచే ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రం వద్ద తహశీల్దార్ చిన్నప్పల నాయుడు ఓటర్లకు తగిన సదుపాయాలు కల్పించారు. అదేవిదంగా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించారు. తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ బదోబస్తును పర్యవేక్షించారు.

**బంట్వారం మండలంలో**

**కోట్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త;** బంట్వారం మండల కేంద్రంలో సోమవారం నాడు బంట్వారం ప్రాథమిక పాఠశాల అవరణలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కోనసాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. ప్రశాంత వాతావరణంలో ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8,గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించుకున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో మొత్తం 16 ఓట్లు గాను 14, మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ తులసిరాం, కోట్‌పల్లి ఎస్సై సత్యనారాయణ రాజు, సిబ్బంది పాల్గోన్నారు,

**కొడంగల్ నియోజకవర్గంలో**

**కొడంగల్,మార్చి13,ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలోని 3మండలలో సోమవారం నాడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.కొడంగల్ మండలంలో మొత్తం 80 ఓట్లు ఉండగా 76 ఓట్లు 95శాతం పోలయ్యాయి.దౌల్తాబాద్‌లో 27 ఓట్లు ఉండగా 24 ఓట్లు 88.89శాతం,బొంరాస్‌పేట్ మండలంలో 18 ఓట్లకు 18 ఓట్లు నమోదు వందశాతం నమోదుకావడం జరిగింది. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో సిఐ శంకర్, ఎస్ఐలు భద్రత పరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

**బషీరాబాద్ మండలంలో**

**బషీరాబాద్,మార్చి13,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బషీరాబాద్ మండలంలో ప్రశాంతంగా ముగిశాయి.మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల. పోలింగ్ బూత్ 83లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నిక జాబితాలో ఉన్న 29 మంది సభ్యులకి 29 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పిఆర్‌టియు మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అయా సంఘాల నేతలు మాట్లాడుతూ మహబూబ్ నగర్,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలను కలిపి నిర్వహించిన ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు గౌరవ అధ్యక్షులు రవికాంత్,కార్యదర్శి సంతోష్ కుమార్ ఉపాధ్యాయులు నాగరాజ్ ఉన్నారు.

## దేవునిపడకల్ గ్రామంలో బండ లాగుడు పోటీలు

**తలకొండపల్లి మార్చి13,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శతాబ్ది టౌన్షిప్ నుండి శ్రీనివాస్ రెడ్డి సౌజన్యంతో అంతరాష్ట్ర బండ లాగుడు పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ శ్రీశైలం ,ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి రఘు,ఆలయ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి,డాక్టర్ అకీల్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ ,బిజెపి మండలాధ్యక్షుడు రవి గౌడ్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,నాయకులు పాల్గొన్నారు.

**బహుముల ప్రధాన చేసిన ఎమ్మెల్యే**

దేవుని పడకల్ గ్రామంలో నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బహుమతులు ప్రధాన చేశారు.పోటీల్లో పాల్గొన్న మొత్తరు ఆరు జైట్లకు గాను మొదటి విజేతగా రోహన్ బాబు హైదరాబాద్ గారికి 1లక్ష 116వేల రూపాయలు,రెండో విజేతగా గుర్‌నాథ్ రెడ్డి (కొత్తకోట డోన్ కర్నూల్ జిల్లా ) రూ. 75 వేల 116,మూడో విజేతగా ప్రసన్న రెడినడ (హైదరాబాద్) 50వేల 116లు,నాలుగో విజేతగా గోపాల కృష్ణ పెబ్బేర్ (వనపరినత జిల్లా ) 30వేల 116 రూపాయలను ఐదో విజేతగా పరశురాములు పెబ్బేరు (వనపర్తి జిల్లా )20వేల 116 రూపాయలను బహుమతులుగా అందజేశారు.బహుమతుల దాత శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,వెల్దండ జడ్పిటిసి విజితా రెడ్డి,ఈ కార్యక్రమంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రధాన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గోన్న విద్యార్థులు

**బొంరాస్‌పేట్,మార్చి13,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంను ఎచ్ఎం భూదేవి నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రత్యేకంగా తయారై తమ స్నేహితులకు పాఠ్యంశాలను ఉదయం నుండి బోధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందించారు. డిఈఓగా అఖిల, ఎంఈఓగా పరమేశ్వరీ,ఎచ్ఎంగా జ్యోష్న,ఉపాధ్యాయులుగాకళ్యాణి, సౌజన్య, పల్లవి, పరమేశ్వరీ ,శ్రీచేతన్, వరుణ్‌తేజ, హర్షవర్ధన్, వర్షిత, సరిత, సంధ్య, అజయ్ అనే విద్యార్థులు పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస ర్పంచ్ హన్మంతు,పాఠశాల ఉపాధ్యాయులు సత్యవతి,పాఠశాల విద్యార్థులు పాల్గోన్నారు.

## శామీర్‌పేట, ఘట్‌కేసర్ మండలంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**-శామీర్‌పేట్ ఉమ్మడి మండలంలో 83.89శాతం పోలింగ్**

**-ఘట్‌కేసర్‌లో 84.8 శాతం పోలింగ్ నమోదు..ఏసీ, డీసీపీ సందర్శన**



శామీర్‌పేటలోని స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓట్లు వినియోగించుకోవటానికి వచ్చిన టీచర్ల దృశ్యం

**శామీర్‌పేట మండలంలో**

**శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో 83.89శాతం మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 97పోలింగ్ కేంద్రంలో 149మంది ఓటర్లు ఉండగ వీరిలో 125మంది ఓటర్లు (83.89శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 60మంది, మహిళలు 65మంది ఉన్నట్లు పోలింగ్ సంబంధిత అధికారులు, పోలింగ్ ఏజెంట్స్ వారు వివరించారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగ పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికలు (పోలింగ్) ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు కొనసాగింది.

**ఘట్‌కేసర్ మండలంలో**

**ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఘట్‌కేసర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ్తన్నారు. ఘట్‌కేసర్‌లోని రెండు పోలింగ్‌బూతులలో 1,067 మంది ఓట్లకు 905 మంది టీచర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా పోలింగ్ ముగిసే సరికి 84.8 శాతం నమోదు అయ్యింది.



ఘట్‌కేసర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, ఎంపిపి సుదుర్శన్‌రెడ్డి తదితరులు

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, ఏసీపీ నరేశ్‌రెడ్డిలు ఇక్కడి పోలింగ్‌బూతులను సందర్శించి ఓటింగ్ విధానాన్ని తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ తహశీల్దార్–సెక్టోరియల్ అధికారి ఎన్. విజయలక్ష్మి, అధికారులు పోలింగ్ ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా ఎన్నిక ప్రక్రియను ముగించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను పోలీసు బందోబస్తు మధ్య సరూర్‌నగర్‌లోని ఇండోర్‌స్టేడియంకు తరలించారు. ఎన్నికల సందర్భంగా శనివారం సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు మూసి ఉంచారు. ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్‌బూతుల వద్ద గట్టి పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న 21 మంది అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల నేతలు ప్రచారం చేశారు. ఓటు వేయడానికి వస్తున్న టీచర్లను కలిసి తమ అభ్యర్థికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. బిజెపి మద్దతుతో పోటీచేసిన ఏవిఎన్.రెడ్డికి మద్దతుగా ఘట్‌కేసర్‌లో పోలింగ్ సరళిని బిజెపి జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, గిరిజన మోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు ఎన్.బిక్కునాయక్, రాష్ట్ర నాయకులు కె.రామోజీ, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్, మండలశాఖ అధ్యక్షులు హనుమాన్, ప్రవీణ్‌రావులు పరిశీలించి ఓట్లు అడిగారు. టిఎస్‌యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావుకు మద్దతుగా సీపీఐ నాయకులు జయచంద్ర, ఈశ్వర్, టీచర్ల యూనియన్ నేత కృష్ణారెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. కాగా ఈనెల 16న సరూర్‌నగర్ స్టేడియంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## వికలాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందజేస్తున్న సంస్థ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మానవ సేవయే మాధవ సేవా యని ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. దాదాపు 50 కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజమాత ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్ రెడ్డి, సభ్యులు పండు, సంతోశ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొడంగల్,మార్చి13,ప్రభాతవార్త :** కొడంగల్ మండలం బల్కపూర్ గ్రామ విఆర్ఏ బిచ్చన్న స్వర్గస్థులు కావడంతో కొడంగల్ మండలంతోపాటుగా కార్యలయ సిబ్బందిజిల్లా విఆర్ఏ జేఏసి తరపున అందరు కలిసి వారి కుటుంబానికి ఆర్థికసహాయంను సోమవారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసి వికారాబాద్ జిల్లా చైర్మన్,సెక్రెటరీ,విఆర్ఏలు పాల్గోన్నారు.

## యాచారంలో ఘనంగా మొల్లమాంబ జయంతి



మొల్లమాంబ జయంతి కార్యక్రమ దృశ్యం

**యాచారం, మార్చి 13 ప్రభాతవార్త** యాచారం మండల కేంద్రంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు కొండాపురం శ్రావణ్ ఆధ్వర్యంలో సోమవారం మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొల్లమాంబ చేసిన సేవలను కొనియాడారు. కుమ్మర సంఘం ఐక్యత తదితర అంశాలను గురించి చర్చించారు. భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విశ్లేషించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొల్లమాంబ జయంతి ఉత్సవాలను అధికారకంగా నిర్వహించాలని కోరారు. కుమ్మరులు ఐకమత్యంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం మొల్లమాంబ జీవిత చరిత్రను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, యాదగిరి, గణేష్, కృష్ణ, జగన్, నాగరాజు, శంకర్, శ్రీకాంత్, అంజయ్య, పాండు, రాములు, రమేష్, శివ, లడ్డు, మల్లేష్, బాలకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**మేడ్చల్, మార్చి 13. ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మేడ్చల్‌లో ప్రశాంతంగా ముగిసాయి. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం జరిగిన ఎన్నికల్లో 86 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో 237 మంది ఓటర్లకు గాను 202 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ వద్ద ఎలాంటి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వీవీలకు జేసీఎస్ఎస్ సభ్యులు వేతనాలు అందజేత



విద్యావాలీంటర్లకు వేతనాలు అందజేస్తున్న జేసీఎస్ఎస్ సభ్యులు

**ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యావాలీంటర్లకు జేసీఎస్ఎస్ సభ్యులు వేతనాలు అందజేశారు. పాఠశాలలో 6, 7, 8 తరగతులకు హిందీ, తెలుగు టీచర్ల కొరత ఉండటంతో ప్రధానోపాధ్యాయురాలు అనిత ఇద్దరు విద్యావాలీంటర్లను నియమించుకొని విద్యార్థినులకు విద్యాబోధన చేస్తున్నారు. వీవీలకు ప్రతినెలా వేతనాలు అందించాలని ఆమె మాజీ సర్పంచ్–జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి జేసీఎస్ఎస్ సభ్యుల ద్వారా వీవీలు జూవేద భేగం, సౌందర్యజ్యోతిలకు వేతనాలు అందిస్తున్నారు. ఈమేరకు సోమవారం ఒక్కో వీవీకి రూ.7 వేల చొప్పున ఇద్దరు వీవీలకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన రూ.14 వేయిలను జేసీఎస్ఎస్ సభ్యులు కంది సాయిరాంచారీ వేతనాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోధ్యాయురాలు అనిత, జేసీఎస్ఎస్ ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, టీచర్లు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్‌లో కంటి వెలుగు ప్రారంభం

**శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో 11వ వార్డులో కంటి వెలుగు (శిబిరంను) కార్యక్రమాన్ని 11వ వార్డు కౌన్సిలర్ పి.నర్సింగ్ రావుగౌడ్ ప్రారంభించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ 11వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ నెల 13నుంచి 16వ తేదీ వరకు 11వ వార్డు ప్రజల కోసం కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహిస్తున్నందున ప్రజలు వినియోగించుకోవాలని వార్డు కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్ కోరారు. దీనిలో పలువురు వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దేవరయాంజాల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని 11వ వార్డు కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్ ప్రారంభించిన దృశ్యం